File No.ZPP-ESTB0SMS/223/2018-SUPDT(H)-ZPP-WG

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-పంచాయితీ రాజ్ శాఖ

Off :08812-232353,231454,Fax:08812-253815,
Email:ceo_pr wgd@ap.gov.in &ceowgdist@gmail.com

పశ్చిమగోదావరి జిల్లా,జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్యకార్యనిర్వహణాధికారి(పూ.అ.భా),ఏలూరు వారి ఉత్తర్వులు

ప్రస్తుతం: శ్రీ కె.కన్న మనాయుడు.,యం.ఏ.,

ఆర్.సి.నెం.హెచ్6/3607/2018 , తేది. .12.2018

విషయము:- సిబ్బంది – చివరి తరగతి సిబ్బంది -జి.ప్ర.ప., ప.గో., ఏలూరు – మినిమమ్ పే – జిల్లా ప్రజా పరిషత్ యజమాన్యము లోది. 25.11.1993 ముందు నుండి పనిచేయుచున్న పార్ట్ టైమ్ ఉద్యోగులుకు RPS-2015 నందలి మినిమమ్ పే రూ.13,000/- వర్తింపు చేయుచూ ఉత్తర్వులు జారీ .

సూచిక 1. GO.MS.No.142 FINANCE(H.R.I-Plg.&Policy) DEPARTMENT Dt:27.08.2018.

& & &

ఉత్తర్వులు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు సంబంధించిన శాఖలలో ది.25.11.1993 ముందు నుండి పనిచేయుచున్న ఫుల్ టైమ్/ ఎన్ఎంఆర్ /రోజు వారి వేతనము /నిర్ధారిత వేతనము /పార్ట్ టైమ్ ఉద్యోగులుకు RPS- 2015 ప్రకారము రివైజ్డు స్కేల్సు వర్తింపు చేయుచూ ఈ దిగువ విధముగా ప్రభుత్వము వారు పై సూచిక ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

i) RPS- 2010 ప్రకారము మినిమమ్ పే+డి.ఏ పొందుతున్న వారికి RPS-2015 ప్రకారము మినిమమ్ పే+డి.ఏ వర్తింపు.

ii) సివిల్ల్ అప్పీల్ నెం.213/2013 నందు ది.26.10.2016 తేదిగా గల గౌ.సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ననుసరించి,ది.25.11.1993 ముందు నుండి ప్రభుత్వము నందలి వివిధ శాఖలలో పనిచేయుచున్న పార్ట్ టైమ్ ఉద్యోగులును మొదటి సారిగా ఈ పథకము క్రిందకు తీసుకునివచ్చి వారికి RPS-2015 ప్రకారము మినిమమ్ పే వర్తింపు.

కావున సదరు ఉత్తర్వులననుసరించి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యములో ది.25.11.1993 ముందు నుండి పనిచేయుచున్న పార్ట్ టైమ్ కంటిజెంట్ సిబ్బందిగా పనిచేయుచూ మరియు 60 సంవత్సరముల వయస్సు లోబడి యున్న వారికి RPS- 2015 ప్రకారము మినిమమ్ పే అయిన రూ.13,000/- లు మాత్రమే వర్తింపు చేయుచూ ఉత్తర్వులు జారీ చేయడమైనది.

ఈ ఉత్తర్వులు ప్రకారము వారి,వారి కార్యాలయపు రికార్డులును పరిశీలించి ది .25.11.1993 ముందు నుండి పనిచేయుచూ మరియు 60 సంవత్సరముల వయస్సు లోబడి యున్న పార్ట్ టైమ్ కంటిజెంట్ సిబ్బందికి ఈ ఉత్తర్వులు అమలుపరచు విషయములో తగు చర్య తీసుకోనవలసినదిగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వారికి తెలియజేయడమైనది.

ఉప ముఖ్యకార్యనిర్వాహణాధికారి (పూ.అ.భా),
జిల్లా ప్రజా పరిషత్ ,ప.గో.జిల్లా,ఏలూరు.

టూ: జిల్లాలోని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు.

ప్రతి:జిల్లా విద్యాశాఖాధికారి,ప.గో.జిల్లా,ఏలూరు వారికి సమాచారము నిమిత్తము.

Signature valid

Digitally signed by Kameni Kannama Naidu
Date: 2018.12.15 15:03:30 IST
Reason: Approved

O/o DISTRICT EDUCATIONAL OFFICER
West Godavari, ELURU

Endt Rc.No: 9263/B5/19
Dt 10-1-2019

True copy communicated to ~~the~~ all the Deputy Educational officers, Mandal Educational officers & Deputy Inspector of Schools in the District for taking necessary action immediately in the matter.

for
DISTRICT EDUCATIONAL OFFICER
West Godavari, ELURU

To

All the Deputy Educational officers in the District [To communicate all HM's in your Jurisdiction]

All the Mandal Educational officers in the District.

All the Deputy Inspector of Schools in the District.

File No.ZPP-PRPT/304/2018-SUPDT(O)-ZPP-WG

09 JAN 2019

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము – పంచాయతీరాజ్ శాఖ
జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు – 534002 ఫోను నెం.08812-232353,231454,
ఫ్యాక్స్ 08812-253815, e-mail: ceowgdist @gmail.com&ceo_pr_Wgd@ap.gov.in

# సర్వపత్రము

ఆర్.సి.నెం.04/3232/2018. తేది. .12.2018.

విషయము: ఆస్తులు - జిల్లా పరిషత్, పశ్చిమ గోదావరి జిల్లా – జిల్లా ప్రజా పరిషత్తు యాజమాన్యములో గల జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలల నందలి ఏమైన నిర్మాణాలు చేపట్టినా - శిధిలమైన భవనములను, తరగతి గదులను, షెడ్డులను తొలగించుటకు - జిల్లా ప్రజా పరిషత్ వారి అనుమతి - తీసుకొనుట గురించి.

సూచిక: గౌరవ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్, ప.గో.జిల్లా, ఏలూరు వారి మౌకిక ఆదేశములు.

&&&

పశ్చిమగోదావరి జిల్లాలోని జిల్లా ప్రజా పరిషత్తు యాజమాన్యములో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నందలి NREGS, SSA మరియు ఇతర నిధుల క్రింద మంజూరైన పనులులో ' భవనములు, ప్రహరీ గోడలు మరియు ఇతర నిర్మాణములు చేపట్టుటకు మరియు శిధిలమైన భవనములను, తరగతి గదులను, షెడ్డులను లేదా ఇతర కట్టడములను తీయుటకు నిభందనలు ప్రకారముగా ముందుగా జిల్లా ప్రజా పరిషత్ వారికి తెలియజేసి, జిల్లా ప్రజా పరిషత్తు అనుమతి తప్పని సరిగా తీసుకొనవలసినదిగా అందరు ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమైనది. సదరు నిభందనలు పాటించనచో సంబంధిత ప్రధానోపాధ్యాయులే భాద్యత వహించవలసియుండును.

కావున, పై నిభందనలు తప్పని సరిగా పాటించవలసినదిగా జిల్లాలోని అందరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమైనది.

<u>ఇది అత్యవసరముగా భావించవలెను.</u>

ముఖ్యకార్యనిర్వాహణాధికారి,
జిల్లా ప్రజా పరిషత్తు, ప.గో.,ఏలూరు.

ప్రతి:పశ్చిమగోదావరి జిల్లాలోని అందరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తదుపరి చర్యల నిమిత్తము.
ప్రతి:జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయము ఏలూరు వారికి తదుపరి చర్యల నిమిత్తము.
ప్రతి:జిల్లా లోని అందరు ఉపవిద్యాశాఖధికారులకు తదుపరి చర్యల నిమిత్తము.
ప్రతి:అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్, ప.గో.జిల్లా, ఏలూరు వారి మకాం సహాయకులకు సమాచారము నిమిత్తము.
ప్రతి:జిల్లా లోని అందరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులకు సమాచారము నిమిత్తము.
ప్రతి:ప్రాజెక్టు ఆఫీసర్, సర్వశిక్ష అభియాన్, ప.గో.జిల్లా, ఏలూరు వారికి సమాచారము నిమిత్తము.
ప్రతి.ప్రాజెక్టు డైరెక్టర్, డ్వామా, ప.గో.జిల్లా, ఏలూరు వారికి సమాచారము నిమిత్తము.
ప్రతి.పర్యవేక్ష ఇంజినీరు, పంచాయత్ రాజ్, ఏలూరు వారికి.
ప్రతి.జిల్లా లోని అందరు కార్యనిర్వాహక ఇంజనీర్లు(పి.ఆర్.) వారికి సమాచారము నిమిత్తము.

Signature valid

Digitally signed by Valley Nagarjuna Sagar
Date: 2018.12.21 16:49:17 IST
Reason: Approved

Endt RC NO: 132/B5/19
Dt 10/1/19.

O/o DISTRICT EDUCATIONAL OFFICER
West Godavari, ELURU

True copy communicated to the all Dy. EOs & M.E.O's & D.I's in the District for taking necessary action immediately in the matter

O/c for DISTRICT EDUCATIONAL OFFICER
West Godavari, ELURU

TS 10/1/19

To,
All Deputy Educational officers in the District [ To communicate all the HM's in your Jurisdiction).
All the Mandal Educational officers in the District.
All the Deputy Inspector of Schools in the District.